# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

హైదరాబాద్
శనివారం
02-03-2024

వెల రూ.4/-
సంపుటి: 01 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah


## దొంగే..దొంగా అన్నట్లు ఉంది



వివరాలు 02లో..



### ఇంటర్ పరీక్షలకు 5 నిమిషాల
## గ్రేస్ టైమ్

- 9.05 వరకు కేంద్రంలోకి అనుమతి
- ప్రకటించిన బోర్డు అధికారులు
- 4 నుంచి స్పాట్ వాల్యుయేషన్..

కెరటం న్యూస్, హైదరాబాద్, మార్చి 1:

**నిమిషం ఆలస్యమైనా** విద్యార్థులను పరీక్ష రాసేందుకు నిరాకరిస్తూ.. విమర్శలు ఎదుర్కొంటున్న ఇంటర్ బోర్డు దిద్దుబాటు చర్య చేపట్టింది. ఎగ్జామ్ సెంటర్‌లోకి వచ్చేందుకు ఐదు నిమిషాల అదనపు సమయం (గ్రేస్ టైమ్) ఇచ్చింది. ఇకమీదట ఉదయం 9.05 వరకు విద్యార్థులను అనుమతించ నున్నారు. ఈ మేరకు శుక్రవారం బోర్డు అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. కాగా, 'నిమిషం ఆలస్యం' నిబంధన కారణంగా ఇంటర్ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందిపై శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించింది. కాంపిటీటివ్ మిగతా 2లో..





## ఒక్క పిల్లర్ కుంగితే ఇంత
# రాద్ధాంతమా?

### చిన్న సమస్యను పెద్దదిగా చూపుతున్నారు..

- మరమ్మతులు చేయొచ్చని ఇంజనీర్లు చెప్తున్నా పట్టించుకోవట్లే: కేటీఆర్
- కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని రేవంత్ కుట్ర: హరీశ్‌రావు
- బీఆర్ఎస్ 'చలో మేడిగడ్డ'లో ఉద్రిక్తత
- గేటును తోసి దూసుకొచ్చిన కార్యకర్తలు

కెరటం న్యూస్, మహదేవ్‌పూర్-మార్చి1:

**"కాళేశ్వరం అంటే మేడిగడ్డ బ్యారేజీ** మాత్రమే కాదు. వంద అంకాలతో కూడుకున్న మహోన్నత ప్రాజెక్టు. ఒక్క పిల్లర్ కుంగితేనే కాంగ్రెసోళ్లు రాద్ధాంతం చేస్తున్నారు. చిన్న సమస్యను భూతద్దంలో చూపుతూ మొత్తం ప్రాజెక్టే నిష్ఫలమైనట్లు ప్రచారం చేస్తున్నారు. రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయంటూ చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. మాపై పగ ఉంటే తీర్చుకోండి. కానీ, రైతులకు మాత్రం సాగు నీరు ఇవ్వండి" అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. "చలో మేడిగడ్డ"లో భాగంగా శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుంచి బస్సుల్లో బయలుదేరిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతలు... సాయంత్రం 4.40 గంటలకు బ్యారేజీ వద్దకు చేరుకున్నారు. బ్యారేజీలోని 7వ బ్లాక్‌లో పగుళ్లు ఏర్పడి.. కుంగిపోయిన 20వ పిల్లర్‌ను పరిశీలించిన తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

మేడిగడ్డ అంశంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను శుక్రవారం భారాస నేతల బృందం పరిశీలించింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూపిస్తున్నారు. మొత్తం ప్రాజెక్టు, రూ.లక్ష కోట్లు వృథా చేశారంటూ అధికార పార్టీ దుష్ప్రచారం చేయడం సరికాదు. పగ, కోపం ఉంటే రాజకీయంగా మాపై తీర్చుకోండి. రైతులు, రాష్ట్రంపై వద్దని కెటిఆర్ అన్నారు. 1.6కి.మీ బ్యారేజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉంది. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదన్నట్లుగా అధికార పార్టీ నేతలు మిగతా 2లో..



## చెప్పిందే చేస్తాం.. చేయగలిగేదే చెప్తాం

- ఇచ్చిన హామీలను అమలు చేసిచూపుతాం..
- డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క..

కెరటం న్యూస్, ఖమ్మం-మార్చి1:

**కాంగ్రెస్ ప్రభుత్వంలో** చెప్పిందే చేస్తాం.. చేయగలిగేదే చెప్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ముదిగొండ మండల సీతారాంపురం సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... తనను ఈ స్థాయిలో ఉంచింది మధిర నియోజకవర్గ ప్రజలే అని.. సీతారపురం గ్రామస్థులు చల్లగా ఉండాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని.. పనుల విషయంలో అధికారులు పర్యవేక్షణ తప్పనిసరి మిగతా 2లో..



# రైతులకో కమిషన్

- విద్యా కమిషన్‌నూ ఏర్పాటు చేస్తాం
- కౌలు రైతుల రక్షణకు చట్టం..
- అఖిలపక్ష భేటీ పెట్టి నిర్ణయం
- నియోజకవర్గాల్లో గురుకుల ప్రాంగణాలు
- పౌరసమాజం ప్రతినిధులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి..

కెరటం న్యూస్, హైదరాబాద్, మార్చి 1: రాష్ట్రంలో వ్యవసాయ రంగం, విద్యా విధానంలో సంస్కరణలు తీసుకు రావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రైతు కమిషన్, విద్యా కమిషన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. శుక్రవారం సచివాలయంలో వివిధ సామాజిక సంస్థలు, పౌరసమాజ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు.

రైతు, ఎడ్యుకేషన్ కమిషన్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని.. త్వరలోనే వీటిని ప్రకటించబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆర్థిక, విద్యుత్, సాగునీటి రంగాలపై పూర్తి వివరాలతో అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు పౌర సమాజం ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... మన విద్యావిధానం ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన మిగతా 2లో..



## ఈసారి భానుడి భగభగలు

### ఎండప్రచండం తప్పదంటున్న ఐఎండి

కెరటం న్యూస్, న్యూఢిల్లీ-మార్చి1:

**ఈ ఏడాది 2024లో సూర్యుడు** తన విశ్వరూపాన్ని చూపించనున్నాడు. చలికాలంలో వెచ్చదనాన్ని పంచాల్సిన భానుడు భగభగలాడిస్తున్నాడు. ఇందుకు సంకేతంగానే మార్చి చివర్లో రావాల్సిన ఎండలు ఫిబ్రవరి మొదట్లోనే వచ్చేశాయి. దీంతో రాబోయే రోజులు ఎలా గడుస్తాయోనని ప్రజలు భయాందోళ నకు గురవు తున్నారు. ఈ క్రమంలో మిగతా 2లో..

## మారీచులతో యుద్ధం చేస్తున్న



- పేదలకు అంతర్జాతీయస్థాయి విద్యకోసం తపన
- ఇంగ్లీష్ మీడియంతో పెద్ద చదువులు చదవాలని కోరిక
- జగన్ ఒక్కడు లేకుంటే పేదల చదువలే ఆగిపోతాయి
- కృష్ణాజిల్లా పామర్రులో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన
- జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల

కెరటం న్యూస్, విజయవాడ-మార్చి1:

ఏపీ అభివృద్ధి కోసం పనిచేస్తుంటే కొందరు వెనక్కి లాగాలని చూస్తున్నారని సీఎం జగన్ ఆరోపించారు. అలాంటి మారీచులతో తానూ యుద్ధం చేస్తున్నానని తెలిపారు. జగన్ అనే వ్యక్తి ఒక్కడు తప్పుకుంటే.. పేదలకు ఇచ్చే పథకాలన్నీ నీరుగారిపోతాయని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రతి ఇంటికి కేజీ బంగారం, బెంజి కార్లు ఇస్తామని కూడా ప్రచారం చేస్తారన్నారు. ఇలాంటి కల్లబొల్లి మాటలు నమ్మవద్దని, పేదల మిగతా 2లో..



## దమ్ముంటే రాజీనామా చెయ్

- నేను నల్లగొండలో రాజీనామా చేసి వస్తా
- బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి సవాల్
- అవినీతి డబ్బుతో గెలిచిన అహంకారంలో కెటిఆర్
- మీడియా సమావేశంలో మంత్రుల విమర్శలు

2

కెరటం న్యూస్

శనివారం 02, మార్చి 2024

# రైతులకో కమిషన్

(మొదటి పేజీ తరువాయి..)

వెంటనే ధర్నా చౌక్‌ను తెరిచామని అన్నారు. ప్రజా భవన్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ప్రజా పాలన ద్వారా సంక్షేమ పథకాల దరఖాస్తులు స్వీకరించామన్నారు. 25 ఎకరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలను ఒకే ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో ఏర్పాటు చేయనున్నా మన్నారు. పైలట్ ప్రాజెక్టుగా కొడంగల్‌లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. కుల, మత వివక్షను పూర్తిగా తొలగించాలన్నదే వీటి ఉద్దేశమని చెప్పారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయబోతున్నామని అన్నారు. పంట మార్పిడి పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించామ న్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్న చిక్కుముడులు తొలగించి ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ ద్వారా నియామకాలు చేపడతామని స్పష్టం చేశారు. కౌలు రైతుల రక్షణకు సంబంధించి అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని అన్నారు. అందరి సూచనలు, సలహాలు ఆధారంగా కౌలు రైతుల రక్షణకు చట్టం తీసుకురావాలని యోచిస్తున్నామని వివరించారు. రైతు భరోసా అనేది పెట్టుబడి సాయమని.. భరోసా ఎవరికి ఇవ్వాలనే దానిపై విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని అన్నారు. నిస్సహాయులకు, నిజమైన లబ్దిదారులకు అవసరమైతే చెప్పినదానికంటే ఎక్కువ సహాయం చేయొచ్చని వివరించారు.

# సిఎం రేవంత్‌తో రితేశ్ చౌహన్ భేటీ

కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి1: సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కేంద్ర వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ రితేష్ చౌహాన్ కలిశారు. వ్యవసాయ శాఖ పథకాలపై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖ అధికారులు హాజరయ్యారు.

# చెప్పిందే చేస్తాం.. చేయగలిగేదే చెప్తాం

(మొదటి పేజీ తరువాయి..)

అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యాంలో ఆరు గ్యారెంటీలు తప్పక అమలు చేసి తీరుతామన్నారు. రాష్ట్రంలో పేదలకు 2 వందల యూనిట్లు విద్యుత్, 5 వందలకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలిపిస్తున్నామన్నారు. పేదల కోసం రూ.10 లక్షలతో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలుచేయ బోతున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గ ప్రజల ఓటుకు గౌరం తెచ్చే విధంగా పనిచేస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ప్రభుత్వంలో మంత్రులుగా కంకణ బద్ధులై పనిచేస్తున్నామన్నారు. ఉద్యోగులను గత ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేసిందని... కాంగ్రెస్ ప్రభుత్వం వారిని తిరిగి ఆదుకుంటుందని తెలిపారు. ప్రతి మాట.. ప్రతి వాగ్దానం నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలను అందజేస్తామన్నారు. నిరుద్యోగులు గత ప్రభుత్వంలో ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడ్డారన్నారు. రూ.2.75 కోట్ల బడ్జెట్ రాష్ట్ర ప్రజల సమస్యలు పరిష్కరించాలనే ఉదేశ్యంతో ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అతికొద్ది రోజుల్లోనే గ్రూప్ 1నోటిఫికేషన్ కూడా విడుదల చేశామన్నారు. రాష్టంలో ప్రతి బిడ్డ చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనేదే ఈ ప్రభుత్వా లక్ష్యమన్నారు. ఈ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాట.. ప్రతి వాగ్దానం నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఎవరిని మోసం చేయాలని ఆలోచన తమకు లేదన్నారు. పదేళ్లు ప్రజలకు భ్రమలు కల్పించి పబ్బం కడుపుకోవాలనే ఆలోచన అంతకన్నా లేదన్నారు. వందేళ్ళ చరిత్ర కలిగిన ఈ పార్టీ మరో వందేళ్లు రాష్ట్రాన్ని, దేశాన్ని పాలన సాగించి ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రజలను మోసం చేసి పాలన సాగిస్తే రానున్న రోజులు ఇంటికి పంపిస్తారని.. ప్రజలకు అంకితమై పని చేయాలన్నది కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

## ఇంటర్ పరీక్షలకు 5 నిమిషాల

# గ్రేస్ టైమ్..

(మొదటి పేజీ తరువాయి..)

పరీక్షలకు ఆలస్యంగా వస్తే అనుమతి నిరాకరించడం సబబేనని.. అయితే, అకడమిక్ పరీక్ష అయిన ఇంటర్‌కూ కఠినంగా అమలు చేయడం తగదన్న విద్యావేత్తల అభిప్రాయాన్ని కథనంలో ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం బోర్డు నిర్ణయం వెలువరించింది. ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుండగా 8 గంటలకే కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. 8.45 నుంచి 9 మధ్య విద్యార్థులకు ఓఎంఆర్ షీట్ అందిస్తున్నారు. సరిగ్గా 9 గంటలకు పరీక్ష మొదలవుతోంది. శుక్రవారం ఫస్ట్ ఇయర్ ఇంగ్లిష్ పేపర్-1 పరీక్షకు 5,00,936 మంది విద్యార్థులకు గాను 4,80,542 మంది హాజరయ్యారు. కాగా, ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియ ఈ నెల 4 నుంచి ప్రారంభించాలని బోర్డు నిర్ణయించింది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. 4న సంస్కృతం, 16న ఇంగ్లిష్, తెలుగు, మ్యాథ్స్, పొలిటికల్ సైన్స్ పేపర్ల స్పాట్ నిర్వహించనున్నారు. రెండో దశలో ఈనెల 20న ఫిజిక్స్, ఎకనమిక్స్, మూడోదశలో 22న కెమెస్ట్రీ, బోటనీ, జంతుశాస్త్రం పేపర్ల స్పాట్ వాల్యుయేషన్ చేపడతారు.

# మేడిగడ్డ.. బాగా మేశినవ్ బిడ్డా!

## - ట్విట్టర్‌లో కాంగ్రెస్ పోస్ట్

కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి1: ప్రాజెక్టుల విషయంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం తార స్థాయికి చేరింది. ట్విట్టర్ వేదికగా కల్వకుంట్ల కన్స్ట్రక్షన్స్ సమర్పించు 'మేడిగడ్డ' అనే టైటిల్ పెట్టి కేటీఆర్, కేసీఆర్ ఉన్న ఓ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. దీనికి'బాగా మేశినవ్ బిడ్డా..!!' అనే ట్యాగ్‌లైన్ ఇచ్చింది. 'మేత మేసిన మేడిపండ్లన్నీ మేడిగడ్డకు బయల్దేరినయ్..!! కాగ్‌కు ఏం తెలుసు కాకరకాయ. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులకేం తెలుసు అరటికాయ.. అన్ని బీఆర్ఎస్ బిల్డప్ బాబాయ్‌లకే తెలుసు. అసలే వాళ్ళ నేత 80,000 పైగా పుస్తకాలు చదివిండాయె. ఇప్పుడు ఆ బ్రహ్మ జ్ఞానంతో ఇక్కడ బ్రహ్మాండం చెయ్య బోతున్నారు. ఆ బ్రహ్మాండమెందయ్య అంటే.. ఎక్కడో ఒక చోట కూల్‌గా సెల్ఫీ తీసుకొని కూలలేదు, కుంగలేదు అంటే అయిపాయె. సిగ్గుండాలె బీఆర్ఎస్.. అదే ఉంటే అందరితో వచ్చేది. అది లేకనే ఇలా దొంగల్లా వచ్చింది.' అంటూ టీపీసీసీ పోస్ట్ చేసింది.

# ఒక్క పిల్లర్ కుంగితేనే ఇంత రాద్ధాంతమా?






(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్‌లు వచ్చాయి. వాటిపై మేం రాజకీయాలు చేయలేదు. నిపుణుల సలహాలు తీసుకొని వరదలు వచ్చేలోగా మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరుతున్నాంమని కెటిఆర్ తెలిపారు. రైతులు, రాష్ట్రంపై పగ పట్టవద్దు.. పగ, కోపం ఉంటే రాజకీయంగా తమపై తీర్చుకుంటే ఇబ్బంది లేదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.మేడిగడ్డకు సంబంధించి 1.6 కిలోమీటర్ల బరాజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉందని తెలిపారు. ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు మాట్లాడడం సరికాదు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్‌లు వచ్చాయి. సాగర్, శ్రీశైలంలో వచ్చిన లీకేజ్‌లను తాము రాజకీయం చేయలేదు. నిపుణుల సలహాలు తీసుకుని మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టే నిష్ఫలమైందని, దీని ద్వారా రూ. లక్ష కోట్లు కొట్టుకుపోయాయని దుష్ప్రచారం చేయడం సరికాదు. తమపై ఏదైనా కోపం, రాజకీయ వైరం ఉంటే తీర్చుకోండి. మేడిగడ్డను మరమ్మతులు చేయొచ్చని నిపుణులు చెప్పారు. అధికారులు, నిపుణులతో కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. వరదలు వచ్చేలోగా మేడిగడ్డలో దిద్దుబాటు చర్యలు చేపట్టి, దాన్ని సురక్షితమైన స్థితికి తేవాలన్నారు. మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. సాగునీరు లేక ఇప్పటికే కరీంనగర్‌తో పాటు ఇతర జిల్లాల్లోనూ పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయి. వానాకాలం లోగా రిపేర్లు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బరాజ్‌లో కుంగింది మూడు పిల్లర్లు మాత్రమే అని, వాటిని సరిచేసి వ్యవసాయానికి నీళ్లు ఇవ్వాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచించారు. వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టి.. రైతుల పొలాలను ఎండబెట్టొద్దు.. రైతాంగం ఉసురు పోసుకోవద్దు అని నిరంజన్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ బరాజ్ సందర్శన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ బరాజ్ విషయంలో తప్పులు జరిగి ఉంటే ఉన్నతస్థాయి విచారణ జరిపి శిక్షలు పడేలా చూడాలి. కానీ రైతుల పొలాలను ఎండబెట్టకూడదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ ఒక బరాజ్ మాత్రమే. ఇది కాకుండా సుందిళ్ల, అన్నారం బరాజ్‌లు, పంప్ హౌస్‌లు, అండర్ గ్రౌండ్ టన్నెళ్లు, రిజర్వాయర్లు, ఓపెన్ కెనాళ్లతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సిస్టమ్ అభివృద్ధి చేసి ఉన్నదని తెలిపారు. వీటన్నింటినీ పక్కకు పెట్టి కుంగిన మూడు పిల్లర్లను చూపి ఇదే మొత్తం ప్రాజెక్ట్ అని దుర్బుద్ధితో దుష్ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మేడిగడ్డను సరిచేయాలి. లేకుంటే గడపగడపకూ వెళ్లి రైతులను చైతన్యం చేస్తాం.. ఇంటికో వంద మందిని జమచేసి ఇంజనీర్ల సహకారంతో రైతులతోనే దీనిని రిపేర్ చేయించుకుంటాం. రాజకీయాన్ని, వ్యవసాయాన్ని కాంగ్రెస్ కలిపి చూడొద్దు.. ఏ ప్రభుత్వమైనా రైతుల కడగండ్లు తీర్చాలన్నారు. రైతుబంధు ఇవ్వకున్నా అప్పుచేసి సాగు చేశారు. ఇప్పుడు ఆ పంటలు ఎండిపోవడంతో రైతులు అవస్థపడుతున్నారు అని నిరంజన్ రెడ్డి తెలిపారు. నీటి లభ్యత కోసమే మేడిగడ్డ బరాజ్‌ను నిర్మించామని తెలిపారు. తుమ్మిడిహట్టిని వదిలిపెట్టింది అందుకే. ప్రాజెక్టు అంతిమలక్ష్యం రైతులకు సాగునీరు అందించడమే. 2007లో తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించింది. నాడు కేంద్రంలో, రాష్ట్రంలో, పక్కన ఉన్న మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ అధికారంలో ఉన్నది. కానీ నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను మహారాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ తిరస్కరించిందని గుర్తు చేశారు. 2007 నుండి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క అనుమతి తీసుకోలేదు. అప్పుడు మంత్రిగా ఉన్న ఉత్తమ్ ఇప్పుడు కేసీఆర్ తుమ్మిడిహట్టి వద్ద కట్టాల్సి ఉండె అని మాట్లాడడం అత్యంత చెత్తగా, జుగుప్సాకరంగా ఉందని ధ్వజమెత్తారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అటు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని, ఇటు కేంద్రాన్ని ఒప్పించి.. కాళేశ్వరం ప్రాజెక్టును రికార్డు సమయంలో నిర్మించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాలతో పాటు రైతులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని తెలిపారు. కాంగ్రెస్ మాదిరిగా ప్రాజెక్టుల నిర్మాణం దశాబ్దాల పాటు సాగదీయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని జీర్ణించుకోలేక లేని అభాండాలని వేసి రాజకీయ లబ్ది కొరకు సత్య దూరం మాటలు మాట్లాడటం సిగ్గు చేటు అని మండిపడ్డారు. అనవసర పంతాలకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొట్టేందుకు ప్రయత్నం చేస్తుంది అని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనలో రైతులకు సకాలంలో నీళ్లు ఇచ్చారు. 24 గంటల ఉచిత కరెంట్ అందించారు. పంట పెట్టుబడి కూడా సాయం చేశారు. పండిన పంటను కొనుగోలు చేసి రైతుల ముఖాల్లో కేసీఆర్ సంతోషం చూశారని నిరంజన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ రైతులకు కరెంట్ కటకట, నీటికి కటకట, రైతుబంధుకు కటకట ఏర్పడింది. మూడెకరాల వరకు రైతుబంధు ఇచ్చేందుకు మూడు నెలల సమయం తీసుకున్నారు. కాంగ్రెస్ వచ్చాక ఏర్పడిన దుర్భర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు గమనించాలి అని నిరంజన్ రెడ్డి సూచించారు.

# మారీచులతో యుద్ధం చేస్తున్నా..



(మొదటి పేజీ తరువాయి..)

కోసం పనిచేసిన తనను గుర్తుపెట్టు కోవాలని సీఎం జగన్ కోరా రు. జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో పర్యటిం చారు. జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో సీఎం పాల్గొని నిధులు విడుదలచేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న 9.44 లక్షల మంది విద్యార్థులకు సంబంధించి జగనన్న విద్యా దీవెన కింద 708.68 కోట్ల రూపాయల నిధులను జగన్ విడుదల చేశారు. సీఎం జగన్ పామర్రులో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ అకౌంట్ లో పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ జమ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఎం జగన్ మాట్లాడారు. జగనన్న విద్యా దీవెన' పథకం కింద అక్టోబరు-డిసెంబరు 2023 త్రైమాసికానికి సంబంధించి నిధులను బటన్ నొక్కి విడుదల చేశారు. మీ చిక్కటి చిరునవ్వుల మధ్య, ఈ చెరగని ప్రేమానురాగాల మధ్య, దేవుడి దయతో, ప్రజలందరి చల్లని దీవెనలతో ఈరోజు మరో మంచి కార్యక్రమం పామర్రు నుంచి చేస్తున్నా నన్నారు. ఈరోజు మనం చేసే ఈ మంచి కార్యక్రమం, తరతరాల పేద రికం సంకెళ్లను తెంపేసి, చదువులనే సంపదతో పెద్ద చదువుల పునాదు ల మీద ఆకాశమే హద్దుగా పేదింటి పిల్లలు ఎదిగేందుకు ఉపయోగపడే ఒక గొప్ప కార్యక్రమం అన్నారు. పెద్ద చదువులు చదువుకుంటున్న పేదింటి పిల్లల వారి పూర్తి ఫీజులు, పూర్తి డబ్బు మొత్తాన్ని వంద శాతం ఫీజును ఆ పిల్లల తల్లులకే ఇచ్చి, తల్లులే ఆ ఫీజులు కాలేజీలకు కట్టే ఈ జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని గత 57 నెలలుగా క్రమం తప్పకుండా ప్రతి త్రైమాసికం అయిపోయిన వెంటనే ఆ తల్లులకు జమ చేస్తూ జగనన్న విద్యా దీవెన కొనసాగిస్తూ వచ్చామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చదువులు చదువుతున్న పిల్లలు 9.45 లక్షల మంది పిల్లలకు.. మొత్తం పిల్లల సంఖ్యలో ఏకంగా 93 శాతం మందికి జగ నన్న విద్యా దీవెన ద్వారా మంచి చేస్తూ పిల్లల పూర్తి ఫీజును మీ జగనన్న ప్రభుత్వమే కడుతోందని అన్నారు. ఆలోచన చేయమని అడు గుతున్నా. గతానికి ఇప్పటికి మధ్య చిన్న తేడా చెబుతా. మనం అధికా రంలోకి వచ్చిన తర్వాత ఇంకా ఎక్కువ మంది పిల్లలను చదివించాలి, వారు బాగుపడాలి, ఏ పేదవాడూ అప్పులపాల య్యే పరిస్థితి రాకూడ దని, అర్హత ప్రమాణాలను పెంచాం. ఇన్ కమ్ లిమిట్స్ పెంచాం. గతంలో లక్ష రూపాయలకు పరిమిత మైన ఇన్ కమ్ లిమిట్‌ను, ఎస్సీ లకు 2 లక్షల దాకా పరిమిత మై ఉండేది. మనం వచ్చిన తర్వాత ఏకం గా 2.5 లక్షలకు పెంచి ఈరోజు 93 శాతం మందికి జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన ద్వారా మంచి చేయగలిగాం అని వివరించారు.

# దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చెయ్

- నేను నల్లగొండలో రాజీనామా చేసి వస్తా
- బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి సవాల్
- అవినీతి డబ్బుతో గెలిచిన అహంకారంలో కెటిఆర్
- మీడియా సమావేశంలో మంత్రుల విమర్శలు

కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి1: మల్కాజిగిరిలో పోటీ చేసి గెలవాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిఎం రేవంత్ రెడ్డికి చేసిన సవాల్‌పై రాష్ట్రమంత్రులు ఘాటు స్పందించారు. దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయి..మాల ఎవరో ఒకరు పోటీ చేస్తారని ప్రతిసవాల్ విసిరారు. వందలకోట్లు ఖర్చు పెట్టి అత్తెసరు మెజార్టీతో గెలిచిన కెటిఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కేటీఆర్ కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. తాను నల్లగొండ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, కేటీఆర్ఎస్ కూడా రిజైన్ చేయాలన్నారు. సిరిసిల్లలో తాను పోటీ చేసి గెలుస్తానని, అలా అయితే కారు షెడ్డు మూసుకుంటారా..? అని ప్రశ్నించారు. కేటీఆర్ ఓడితే పార్టీ క్లోజ్ చేస్తానని ప్రకటించేందుకు కేసీఆర్ సిద్ధమా? అని ప్రశ్నించారు. తాను సిరిసిల్లలో ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కేటీఆర్ కు టెక్నికల్ నాలెడ్జ్ లేదని చెప్పారు. కేటీఆర్ ఓ చిన్న పిలగాడని, తన స్థాయి కేటీఆర్ ది కాదని అన్నారు. కేటీఆర్ కు క్యారెక్టర్ లేదని, లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయని విమర్శించారు. కేటీఆర్ 200 కోట్లు ఖర్చు పెట్టి కేవలం 30 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారని, తానైతే రాజీనామా చేసేవాడినని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. బండి సంజయ్, అర్వింద్ పెద్ద లీడర్లు అనుకుంటున్నారని, ఎంపీ ఎన్నికల తర్వాత పిచ్చి లేసి పోతారని అన్నారు. వీళ్లిద్దరూ పొలిటికల్ లీడర్లు కాదని గాల్లో గెలిచారన్నారు. బ్రేకింగ్ కోసం మాత్రమే మాట్లాడుతారని విమర్శించారు. ఆ నలుగురు ఎంపీలు రాష్ట్రం కోసం ఎప్పుడూ పార్లమెంట్‌లో మాట్లాడలేదని అన్నారు. దమ్ముంటే కరీంనగర్ లో కేటీఆర్ పోటీ చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. ముందు కరీంనగర్ లో తమపై గెలిచి చూపించి మాట్లాడాలన్నారు. కేసీఆర్ మానసపుత్రిక బొందలగడ్డగా మారడానికి కారణం ఎవరు చెప్పాలన్నారు. మేడిగడ్డలో ఒకట్రెండు పిల్లర్లే కుంగాయంటూ అవహేళన చేస్తున్నారని విమర్శించారు. ఇంట్లో ఒక పిల్లర్ కూలినా ఇల్లు కూలిపోయినట్లేనన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామన్నారు పొన్నం ప్రభాకర్. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు హామీలు అమలు చేశామన్నారు. ఇది చూసిన బీఆర్ఎస్ నేతలకు కళ్లు మండుతున్నాయని..అందుకే ఏదేదో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అధికారం కోల్పోయే సరికి కేటీఆర్ మతి భ్రమించినట్లు మాట్లాడుతు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దొంగే..దొంగా అన్నట్లు ఉంది

కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి1: దొంగే దొంగ అన్నట్లు బీఆర్ఎస్ వైఖరి ఉందని టీజేఎస్ చీఫ్ కోదండరాం వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.... మూడు పిల్లర్లు కుంగిపోనా...న మేడిగడ్డ పటిష్టంగా ఉందని చెప్పడం శుద్ధ తప్పన్నారు. ప్రణాళిక, నాణ్యత, నిర్వహణ, డిజైన్ లోపం వల్లే పిల్లర్లు కుంగిపోయాయన్నారు. మూడు పిల్లర్లే కదా కుంగిపోయిందని బీఆర్ఎస్ వితండవాదం చేస్తోందన్నారు. సాగు నీరు, ఇంజనీరు వ్యవస్థ సంక్షోభానికి గురైందన్నారు. ఫామ్ హౌస్ ప్రయోజనాల కోసం కేసీఆర్ ఇలాంటి పనులు చేశారని మండిపడ్డారు. మార్చిన డిజైన్‌లకు సీడబ్ల్యూసీ అనుమతి తీసుకోలేదన్నారు. పంప్ హౌస్‌ల లోకేషన్ మార్చండి లేకపోతే మునిగిపోతాయని సీడబ్ల్యూసీ హెచ్చరించినా పట్టించు కోలేదన్నారు. కేసీఆర్ దుర్మార్గమైన పాలన ఎప్పుడూ చూడలేదని... భవిష్యత్తులో కూడా చూడలేమన్నారు. రాష్టాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డ సందర్శనకు వెళ్ళడం అంటే తమ తప్పులను తామే అద్దంలో చూసుకోవడమే అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం (ఐజ్జీ÷బరలిజీసజీప ఖసనీతీఇబి) తప్పిదాలపై బీఆర్ఎస్ బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తితో మార్చి 10న చర్చకు రావాలన్నారు. బీఆర్ఎస్ చర్చకు తెర లేపిందని... చర్చకు టీజేఎస్ ముగింపు ఇస్తుందన్నారు. ఊరు ఊరు తిరిగి బీఆర్ఎస్ బండారం బట్టబయలు చేస్తామన్నారు. కాళేశ్వరం కామధేను ఎట్లా అయితుందో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కామధేను కాదు తెలంగాణ పాలిట గుదిబండ అంటూ కోదండరాం విరుచుకుపడ్డారు.

# ఉద్యోగాల పేరుతో టోకరా...

## - భార్యాభర్తల అరెస్ట్

కెరటం న్యూస్, ఖమ్మం-మార్చి1: ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన భార్యభర్తలను పోలీసులు అరెస్టుచేశారు. సింగరేణి సీఐ తిరుపతి రెడ్డి, కారేపల్లి ఎస్సై రాజారామ్ కథనం ప్రకారం..ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలోని భాగ్యనగర్ తండాకు చెందిన ప్రేమ్ కుమార్, ఇతడి భార్య శోభన కలిసి గేట్ పోలంపల్లికి చెందిన బానోత్ తులసీ రామ్, ఇతడి బంధువులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పారు. శోభన తాను కేటీపీఎస్?లో ఎంఎ÷-లాయ్?అని ఐడీ కార్డు చూపించి మోసం చేసింది. భార్యాభర్తలు కలిసి నకిలీ అపాయింట్?మెంట్?ఆర్డర్లు సృష్టించి నిరుద్యోగుల నుంచి రూ.1.87 కోట్లు కాజేశారు. చీటింగ్ తో వసూలు చేసిన డబ్బులను జల్సాలకు వాడుకున్నారు. ఎప్పుడూ రకరకాల కార్లలో తిరుగుతుంటాడని తెలిసింది. చాలామంది దగ్గర అధిక వడ్డీలకు డబ్బులు తీసుకుని తిప్పించుకుంటున్నట్టు ఆరోపణలున్నాయి. తీసుకున్న డబ్బులతో కొన్న స్కూటీ, లాప్?ట్యాప్, ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

### గార్ల నూతన తహాసిల్దార్‌ను సన్మానించిన

# టీజేఎస్ రాష్ట్ర నాయకులు..



(కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి)

ఈరోజు గార్ల మండల నూతన తాసిల్దారు గారిని తెలంగాణ జన సమితి తరపున రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళీ తారక రామారావు, మండల కన్వీనర్ ఎడ్ల రాజేందర్, ఎస్ ఎఫ్ఐ మండల నాయకులు వినయ్ కుమార్లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గారు పాల్గొన్నారు...

# స్నేహమేరా జీవితం



- స్నేహితుడి కుటుంబానికి అండగా
- తోటి విద్యార్థుల ఆర్థిక సహాయం

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

మండల కేంద్రంలోని గార్ల మసీద్ సెంటర్ ఏరియాలో రోజువారి కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్న గోపాలపురం శ్రీనివాసాచారి (49) అపస్మారకంగా గుండెపోటుతో మరణించాడు, దీనికి స్పందించిన శ్రీనివాస చారి స్నేహితులు పూర్వ విద్యార్థులు,1988, 89, దశదిన కార్యక్రమాలకు అందరూ కలిసి నగదు రూపేన సహాయం చేశారు, ఆధునిక యుగంలో స్నేహాలు మంచితనాలు దూరమవుతున్న దృష్ట్యా ఆప్యాయత అనురాగాలు సహాయ సహకారాలు పెంపొందించుకోవాలని, ఒకరికొకరు సహాయం చేసుకుంటూ ఉండాలని, భవిష్యత్తులో వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులు, సామాజిక సేవకులు, పిడమర్తి ప్రసాద్,కత్తి కుమార్, తెల్లబోయిన రమణ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్ల అప్పి రెడ్డి, జంజాల సంపత్ మల్లికార్జున్, కాముని శ్రీను, ఉష రాజ్యలక్ష్మి కవిత శీను వీరన్న బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు...

### ఉమ్మడి ఖమ్మం జిల్లాకు

# భారీగా ఎంపీ నిధులు

## 201 పనులకు రూ.9.38 కోట్లు మంజూరు

- మొత్తం రూ.9.80 కోట్లకు ప్రతిపాదనలు
- సీసీ రోడ్లు, కల్వర్టులు, కాంపౌండ్ గోడల నిర్మాణానికి,
- కరెంట్ పోల్స్,కొత్త లైన్ల ఏర్పాటుకు ఎంపీ నిధులు కేటాయింపు
- వందశాతం ఎంపీ నిధులు సద్వినియోగం
- బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు వెల్లడి

(కెరటం న్యూస్-ఖమ్మం, మార్చి 01)

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి తన ఎంపీ నిధుల నుంచి మొత్తం 218 పనులకు రూ.9 కోట్ల 80 లక్షలకు ప్రతిపాదనలు పంపగా, ఇప్పటి వరకు 201 పనులకు గాను రూ.9 కోట్ల 38 లక్షలు మంజూరైనట్లు బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తన పదవీ కాలంలో వంద శాతం ఎంపీ నిధులను సద్వినియోగం చేసుకున్నామని పేర్కొన్నారు. మంజూరైన ఎంపీ నిధులను సీసీ రోడ్లు, కల్వర్టులు, స్కూల్, హెల్త్ సెంటర్, అంగన్‌వాడీ భవనాల కాంపౌండ్ గోడల నిర్మాణానికి, కరెంట్ పోల్స్, కొత్త లైన్ల ఏర్పాటుకు ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ మొత్తం నిధుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 19 పనుల కోసం రూ.79 లక్షల 50 వేలు , ఖమ్మం జిల్లాకు రూ.4 కోట్ల 14లక్షల,60వేలు కేటాయించినట్లు నామ పేర్కొన్నారు. పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు, బడుగు , బలహీన వర్గాలు, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని, అన్ని వర్గాల వారికి ఎంపీ నిధులు కేటాయించినట్లు చెప్పారు. మధిరలో ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ. 20 లక్షలు, జిలుగుమాడు జడ్పీ స్కూలు కాంపౌండ్ వాల్‌కు, మాటూరుపేటలో పిహెచ్‌సీ, అంగన్‌వాడీ సెంటర్‌లకు కాంపౌండ్ వాల్‌కు, అశ్వారావుపేటలో రైతుల కోసం కల్వర్టు నిర్మాణానికి నిధులు ఇచ్చామన్నారు. రఘునాధపాలెం మండలం జీకే బంజర గ్రామ పంచాయతీ భవనం , దుబ్బతండలో ఎంపిపిఎస్ స్కూలు కాంపౌండ్ వాల్‌కు, చింతగుర్తి హెల్త్ సబ్ సెంటర్‌కు నిధులు మంజూరు చేశామన్నారు. ఖమ్మం ఖిల్లా ఏరియాలో సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి రూ.28 లక్షలు కేటాయించామన్నారు. తల్లాడ మండలం రామానుజవరంలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్క్ కోసం రూ. 10 లక్షలు మంజూరు చేశామని నామ వివరించారు. సింగరేణి మండలం గాదెపాడు, రఘునాధపాలెం మండలం రేగుల చెలక, బోనకల్ మండలం రావినూతల, ఎర్రుపాలెం మండలం నర్సింహాపురం గ్రామాల్లో కరెంట్‌పోల్స్, కొత్త లైన్ల ఏర్పాటు కోసం రూ. 15 లక్షలు మంజూరు చేసినట్లు నామ వెల్లడి%శీ%చారు. మధిర మండలం ఆత్కూరు, సిరిపురం, మాటూరుపేట, కూసుమంచి మండలం లోక్యతండా,కొత్తతండా, మంగళితండా, పోచారం, గంగబందతండా, లింగారం తండా, పెరికశింగారం, జుజ్జులరావుపేట, ఎర్రగడ్డతండా, కంసాలి తండా, వైరా మండలం గొల్లపూడి, పాలడుగు, దాచాపురం, ఖానాపురం, రెబ్బవరం, తాటిపూడి, నేలకొండపల్లి మండలం చెర్వుమాదారం, కోరట్లగూడెం గ్రామాలకు ఎంపీ నిధులు మంజూరు చేశామన్నారు.



అలాగే బోనకల్ మండలం ముష్టికుంట్ల, బ్రాహ్మణపల్లి, రావినూతల, మోటమర్రి, ఆళ్లపాడు, చొప్పకట్లపాలెం, లక్ష్మీపురం , ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం , గంధసిరి, బాణాపురం, వేంసూరు మండలం కంద్రుగట్లమల్లెల, కల్లూరు మండలం యజ్ఞ నారాయణపురం, చింతకాని మండలం ప్రొద్దుటూరు, లచ్చగూడెం, బస్వాపురం, తిమ్మినేనిపాలెం, రఘునాధపాలెం మండలం జీకే బంజర, రఘునాధపాలెం, చింతగుర్తి, రేగుల చెలక, ఖమ్మం రూరల్ మండలం కొండాపురం, ముత్తగూడెం, ఎంవీపాలెం, సింగరేణి మండలం దుబ్బతండ, గాదెపాడు, ఎర్రుపాలెం మండలం ఇనగాలి, నర్సింహాపురం, తల్లాడ మండలం మల్లారం, నారాయణపురం, రామానుజవరం, ఖమ్మం కార్పొరేషన్‌లో 14,3,34,,38 డివిజన్లకు తాజాగా ఎంపీ నిధులు కేటాయించినట్లు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఈ పనులకు త్వరలోనే శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

### ఖమ్మం మిర్చి మార్కెట్‌లో

# రైతుల ఆందోళన..

నిలిచిన కొనుగోళ్లు

ఖమ్మం వ్యవసాయం, కెరటం న్యూస్

వ్యాపారులు మిర్చి ధరలు తగ్గించారని ఖమ్మం మార్కెట్‌లో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జెండా పాట కంటే తక్కువకు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. మార్కెట్ ప్రధాన గేటు ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వెంటనే అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. అయినా రైతులు శాంతించకుండా గిట్టుబాటు ధర కల్పించాలని.. అప్పటి వరకు కొనుగోళ్లు నిలిపివేయాలని, గేట్లు మూసివేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో ప్రస్తుతం మిర్చి కొనుగోళ్లు నిలిచిపోయాయి. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జెండా పాట ధర క్వింటాల్‌కు రూ.20,800గా ప్రకటించి.. కేవలం రూ.14 వేల నుంచి రూ.16 వేల మధ్యనే వ్యాపారులు కొనుగోలు చేయడంతో రైతులు కోపోద్రిక్తుల య్యారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉద్రిక్తత నెలకొంది. వ్యాపారులతో అదనపు కలెక్టర్, మార్కెట్ శాఖ అధికారులు కొద్దిసేపట్లో చర్చలు జరపనున్నారు.



### ధరణి సమస్యల సత్వర

# పరిష్కారానికి క్షేత్ర పరిశీలన

ఈనెల తొమ్మిది లోపు నివేదిక అందించాలి

తహాసిల్దార్ గౌరీ శంకర్

(కెరటం న్యూస్-నేలకొండపల్లి 1)

రెవిన్యూ పరంగా ధరణిలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని తహసిల్దార్ గౌరీ శంకర్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిలో నెలకొన్న సమస్యల ప్రక్షాళనకు గాను మార్గదర్శకాలు జారీ చేసిన నేపథ్యంలో పనుల వేగవంతం కొరకు శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల కార్యాలయంలో ఏఈవోలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ధరణి సైట్లో భూ సమస్యల పరిష్కారం కొరకు 324 మంది రైతుల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయన్నారు. పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనలో రైతుల వివరాలను సేకరించాలన్నారు. క్షేత్రస్థాయిలో తక్కువగా ఉన్న భూమిని రికార్డులలో ఎక్కువగా నమోదు చేయడం, ఉండాల్సిన భూమి కంటే రికార్డులలో తక్కువగా ఉండడం, సర్వే నంబర్ల తప్పులు, రైతుల పేర్లు తప్పులు వంటి వివరాలు తీసుకోవాలన్నారు. ఈనెల తొమ్మిదో తారీఖు లోపు ధరణిలో రైతుల పెండింగ్ సమస్యల వివరాలను నివేదిక రూపంలో మండల తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది అందజేయాలన్నారు. తద్వారా రైతుల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎం ఎర్రయ్య, మండల వ్యవసాయ అధికారి దేశబోయిన అరుణకుమారి, ఏఈఓ లు ఎం దుర్గాభవాని, శిరీష, ఉదయ్ కిరణ్, శశిరేఖ, గ్రామపంచాయతీ కార్యదర్శులు లింగరాజు, దేవేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



### ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు

# ప్రత్యేక టెట్ నిర్వహించాలి



- పెండింగ్ డి.ఏ.లను ప్రకటించాలి
- ఈ కుబేర్లో పెండింగ్ బిల్లులను తక్షణమే జమ చేయాలి
- నూతన విద్యా విధానంలోని అసంబద్ధ విధానాలు విడనాడాలి
- టీఎస్ యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి డిమాండ్

(మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి)

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న మూడు డి.ఏ.లను తక్షణమే ప్రకటించాలని, ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు అన్నిటిని తక్షణమే జమ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ రావిరాల లక్ష్మణరావు, మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు ఏ.వినోదరావు, %జు%.వీరయ్య లు డిమాండ్ చేశారు .ప్రాంతీయ కార్యాలయం మధిర (కామ్రేడ్ వి ఎల్ భవన్) నందు జరిగిన మధిర మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పదోన్నతులు తక్షణమే జరుగుతాయని అంతా ఆశించామని కాని అందుకు భిన్నంగా జాప్యం జరగటం పట్ల ఆందోళన వెళ్ళబుచ్చారు. ఇప్పటికైనా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహణ కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సకాలంలో ప్రకటించాల్సిన డిఏలు, పెండింగ్ బిల్లుల జమ ఆలస్యం అవుతూ ఉండటం శోచనీయమని ఇప్పటికైనా తక్షణమే స్పందించి ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు. రాజ్యాంగం అందించిన సమాఖ్య విధానానికి భిన్నంగా నూతన విద్యా విధానం 2020 పేరుతో ప్రాథమిక పాఠశాలలో నమోదులు ఆరు సంవత్సరాలు నిండిన తర్వాతనే చేయాలని కేంద్రం ఆదేశించటం ప్రభుత్వ విద్యా రంగంలో విద్యార్థుల నమోదులను తగ్గిస్తుందని ఈ దిశగా ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించాలని కోరారు.ఈ మేరకు ప్రకటన విడుదల చేసిన వారిలో మండల ఉపాధ్యక్షులు కస్తూరిబాయి, ఇబ్రహీం, కోశాధికారి చెన్నయ్య, కార్యదర్శులు రాణి, లాల్ అహ్మద్, సాదు సమాధానం, భాస్కర రావు, కొండలరావు, రాజు, రమేష్, కళావతి, సునితలి లు ఉన్నారు.

### స్వయంగా జీరో కరెంటు బిల్లు తీసిన

# విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క





(ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలవేళ ఇచ్చిన హామీల్లో భాగంగా. ఇటీవల సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కలు లాంఛనంగా గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఫిబ్రవరి మాసంలో 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించిన వారికి ఈ మార్చి మాసంలో జీరో వస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయంగా విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క శుక్రవారం తన మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండల కేంద్రంలో ఇద్దరు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి జీరో బిల్ తీసి గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు సిఎండి వరుణ్ రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

### వివాహ వేడుక కార్యక్రమంలో

# పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

శుక్రవారం మధిర పట్టణంలో వర్తకసంఘం కళ్యాణమండపం నందుకు మధిర పట్టణ ప్రముఖ వ్యాపారస్తులు తూములూరి ఉపేందర్, రావు కమలా కుమారి కుమారుడు తనుష్ కుమార్, సృజనా ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణా నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, పట్టణ ఐఎన్టిఈసి అధ్యక్షుడు షేక్ బాజీ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల కాశీ విశ్వేశ్వరరావు, బుల్లెద్దు రాజేంద్ర, బాలు నాయక్ ఆదిమాలం శ్రీనివాస్ రావు, మైలవరం చక్రి, బాహటం వనజ, మైలవరపు లక్ష్మి స్వాతి, బాహటం రాజు తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు



## డీసీసీబీ మదిర బ్రాంచ్ లో

## ఫైనాన్షియల్ లిట్రసి వీక్

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

2024 వారోత్సవాల సందర్భంగా శ్రీనిధి డిగ్రీ కాలేజీ లో డిజిటల్ లెటర్ లిట్రసి వీక్ కార్యక్రమం నిర్వహించారుమధిర డిసిసిబి బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ అందరూ డిజిటల్ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ఇన్సూరెన్స్, సేవింగ్ అకౌంట్, విద్యార్థులకు స్కాలర్షిప్ సదుపాయం గురించి, పి ఎం జె జె బి వై, పి ఎం ఎస్ బి ఎక్స్ జీవిత బీమా గురించి తెలిపారు. బ్యాంకులో సదుపాయం ఉందని తెలిపారు. సులభంగా ట్రాన్సాక్షన్ చేసుకోవచ్చుని, ఫైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, డిసిసిబి ఫీల్డ్ ఆఫీసర్ గోపిరెడ్డి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా

# మధిరను తీర్చిదిద్దుతా



(కెరటం న్యూస్-ఖమ్మం, మార్చి 1)

మధిర నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి అన్ని చర్యలు చేపట్టనున్నట్లు, రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మధిరను తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం ఉపముఖ్యమంత్రి ముదిగొండ మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. ముదిగొండ మండలం సీతారాంపురం గ్రామం వద్ద కట్టకూర్ నుండి సీతారాంపురం వరకు రూ. 2.20 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, మేడేపల్లి గ్రామం వద్ద గోకినపల్లి నుండి మేడేపల్లి వరకు రూ. 3.75 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంఖుస్థాపన, గోకినేపల్లి గ్రామం వద్ద కట్టకూర్ నుండి గోకినేపల్లి వరకు రూ. 5.30 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, గోకినేపల్లి గ్రామంలో ముదిగొండ మండలానికి సంబంధించిన 58 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ఉపముఖ్యమంత్రి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం వచ్చినట్లు, ప్రజలకు మంచి పాలన చేసి, పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని అన్నారు. శంఖుస్థాపన చేసిన రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాణ్యతపరంగా రాజీకి ప్రసక్తే లేదని, గ్రామస్థులు పనుల పరిశీలన చేయాలని, అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో 6 గ్యారంటీల అమలుకు మాట ఇచ్చినట్లు, ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి తీరుతామన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే రెండు హామీలు అమలు చేశామని, టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద రూ. 10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతి అమలుకు స్వీకారం చుట్టామన్నారు. అంగన్వాడీ ఆయా, ఆశా, మధ్యాహ్న భోజనం కార్మికులకు కొన్ని నెలలుగా వేతనాలు లేవని, ఇకనుండి ప్రతినెలా వేతనం అందించనున్నట్లు ఆయన అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు గత 10 సంవత్సరాలుగా వడ్డీ లేని రుణాలు లేవని, ప్రభుత్వం ఏర్పడిన డిసంబర్ 7 నుండే వడ్డీ లేని రుణాలు అందజేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకుంటారని, దీంతో కుటుంబం, గ్రామం, రాష్ట్రం నిలద్రొక్కుకుంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసినట్లు, ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, ఎటువంటి లీకులు లేకుండా కట్టుదిట్టంగా చేపట్టుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర నెలల్లోనే 25 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టి, ఉత్తర్వులు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పండగ వాతావరణంలో అందజేసినట్లు ఆయన అన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు సామాన్య ప్రజలకు ఏ విధంగా మేలు జరుగుతుంది, వారి సమస్యలకు సమాధానం, మార్గం చూపించే దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. దుబారా తగ్గించి, ప్రజలకు ఏది అవసరమో వాటిని చేపడతామని ఆయన తెలిపారు. కాంపిటేటివ్ పరీక్షలకు హైదరాబాద్ వెళ్లి, ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, ప్రతి నియోజకవర్గంలో ఒక అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్లైన్ ద్వారా తరగతులతో మంచి కోచింగ్ అందిస్తామని ఆయన తెలిపారు. పిల్లల చదువు కోసం ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఏర్పాటుచేస్తామన్నారు. గత 10 సంవత్సరాలుగా నిధుల లేమితో, అర్థాంతరంగా ఆగిన పనులను సమీక్ష చేసి, వాటన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు నిధుల మంజూరు జరుగుతున్నట్లు తెలిపారు. మున్నేరు కరకట్టకు 600 కోట్లు, సీతారామ ఇర్రిగేషన్ ప్రాజెక్టుకు 70 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు ఆయన అన్నారు. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకొనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, ఏసీపీ తిరుపతి రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ముదిగొండ ఎంపిపి హరిప్రసాద్, ఎంపిడివో శ్రీధర్ స్వామి, తహశీల్దార్ రామారావు, జెడ్పిటిసి దుర్గ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవం కోసం ఐక్యమవుదాం

- ఆర్ఎస్ఎస్ బిజెపి ఫాసిస్ట్ శక్తులను ఓడిద్దాం...
- ఖమ్మంలో సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జాతీయ మహాసభలు

(ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్)

భారత సమాజ మార్పు కోసం ఎంతో మంది ఎన్నో త్యాగాలు చేశారనీ, అలాగే, కమ్యూనిస్టులు కూడా సమాజం కోసం అనేక త్యాగాలు చేశారనీ, ఏదైతేనేమి కమ్యూనిస్టులమైన మేము, సంక్లిష్ట సమయాలలో మార్క్సిస్ట్ మూల సూత్రాలను గ్రహించడంలోనూ వాటిని నిర్దిష్టంగా అన్వయించడంలోనూ ఇన్నాళ్ళూ విఫలమయ్యామని బాధతో అంగీకరిస్తున్నామని సిపిఐ ఎం ఎల్ రివల్యూషనరీ కేంద్ర కమిటీ కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ అన్నారు .దాని వలన ప్రజా ఉద్యమానికి హాని జరిగిందని ఒప్పుకోక తప్పదన్నారు.అయితే, ఇంత వరకు జరిగిన పొరపాట్లను ఒప్పుకున్నంత మాత్రాన సరిపోదనీ కమ్యూనిస్టుల మధ్య ఉన్న బాధాకరమైన ఈ అనైక్యతను త్రిప్పికొట్టి ఐక్యతను సాధిద్దామన్నారు.సీపీఐ (యం.యల్) ప్రజాపంథా, పీసీసీ సీపీఐ (యం.యల్), సీపీఐ (యం.యల్) ఆర్. ఐలు నిర్దిష్ట పరిస్థితులను, నిర్దిష్ట విశ్లేషణను కనుగొనే ప్రయత్నంలో గ్రహించినదేమంటే, ప్రధానమైన విషయాలలో అంగీకారం ఉంటే ద్వితీయ విషయాలలో అభిప్రాయ బేధాలున్నా, పునరేకీకరణ సాధ్యమనే ఏకాభిప్రాయానికి వచ్చాయన్నారు . కావున, పై మూడు పార్టీలు ఐక్యమై "సీపీఐ (యం.యల్) మాస్లైన్" అనే ఒక క్రొత్త పార్టీగా ఆవిర్భవించిందన్నారు .ఐక్య పార్టీ యొక్క కార్యక్రమానికి సంబంధించిన పత్రం - ప్రపంచీకరణకు గురయిన భారతదేశాన్ని అనేక సామ్రాజ్యవాద శక్తులచే అణచివేయబడిన మరియు దోపిడీకి గురయిన పెట్టుబడిదారీ పూర్వ అవశేషాలతో కూడిన, వెనుకబడిన పెట్టుబడిదారీ దేశంగా పేర్కొందన్నారు పీసీసీ సిపిఐ ఎం ఎల్ కేంద్ర కార్యదర్శి సుభాష్ దేవ్ మాట్లాడుతూ, స్వదేశీ మరియు బూర్జువా ఉత్పత్తి విధానంలో పాతుకు పోయిన బడా బూర్జువా వర్గం ద్వారా సామ్రాజ్యవాదులు వారి అణచివేత దోపిడీ విధానాలను కొనసాగిస్తున్నారన్నారు.. అలాగే,బూర్జువాల మనుగడ, అభివృద్ధికి సామ్రాజ్యవాదులతో వారు కలిగివున్న జూనియర్ భాగస్వామ్యం అవసరంగా వుంటుందన్నారు . ఇది వారిని మూలధనం, సాంకేతిక మరియు మార్కెట్ల యొక్క కీలకమైన వెసులుబాటుకు సహాయపడుతుంది. అయితే, సామ్రాజ్యవాదులతో భాగస్వాములుగా ఉన్న ఈ బూర్జువాలు సాధారణ పరిస్థితుల్లో సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకి లోబడి ఉంటారన్నారు .సీపీఐ (యం.యల్) మాస్లైన్ స్పష్టంగా గ్రహించి నదేమిటంటే 1950 దశకం తరువాత ఎన్నడూ లేని విధంగా ఇండియా అత్యంత క్లిష్టపరిస్థితిని ఎదుర్కొంటున్నది. చాలా ప్రమాదకరమైన మనువాద హిందూత్వ, కార్పోరేట్, ఫాసిస్టు మతతత్వ రాజ్య స్థాపనను ఎదుర్కోవడమే మన తక్షణ కర్తవ్యం. బీజేపీనీ, ఎన్డీఏ ను ఎదుర్కోవడానికి ఫాసిస్టు వ్యతిరేక శక్తులు, ప్రజాస్వామిక శక్తులు ప్రజా ఉద్యమాలను నిర్మించాలన్నారు .సిపిఐ ఎం ఎల్ ప్రజా పంథాతెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగా రావు ప్రసంగిస్తూ,ఫాసిస్ట్ వ్యతిరేఖ ఉద్యమం లో మనం క్రియాశీలపాత్ర పోషించాలన్నారు .మన దేశం ప్రమాదపు అంచున ఉందనీ,జనవరి 22 2024వ తేదీన అయోధ్యలో రాముని ప్రాణ ప్రతిష్ట పేరున జరిగిన విధానం, క్రమం, తతంగం పూర్తిగా లౌకిక రాజ్య స్ఫూర్తికి భిన్నంగా జరిగిందన్నారు . భారత ప్రధాన మంత్రి స్వయంగా పాల్గొనడంతో పాటు కార్యక్రమ నిర్వహణకు దేశ యంత్రాంగాన్ని ఉపయోగించడం జరిగింది.



ఒకవైపు ప్రజాస్వామ్య లౌకిక రాజ్యంపై దాడి, ఇంకోవైపు హిందూత్వ రాజ్య స్థాపన అవకాశాలు మరింత ముందుకు తెస్తున్నారన్నారు . ఈ కార్యక్రమం మొత్తంగా హిందూత్వ మత శక్తుల, కార్పోరేట్ల మధ్య ఉన్న బంధం కూడా స్పష్టంగా మనకు అర్థమవుతున్నదన్నారు . ఒక వైపు బ్రిటీష్ సామ్రాజ్యవాదంతోనూ, ఇంకోవైపు మతోన్మాద ఆర్ఎస్ఎస్ హిందూ మహాసభ, అలాగే ముస్లిం మతోన్మాదాన్ని పెంచిన ముస్లింలీగ్, వారి వారి మత రాజ్యాలను ఏర్పాటు చేసుకొనుటకై ప్రజల్లో పెంచి పోషించిన మతోన్మాద భావజాలాలకు వ్యతిరేకంగా పోరాడుతూ స్వాతంత్ర్యం సాధించుకున్నామన్నారు . ప్రజా పోరాటాల ఫలితంగా వివిధ సంస్కృతుల సమ్మేళనంగా, వైవిధ్య భరితంగా సాగిన గత వందేళ్ళ చరిత్రలో ఇది ఒక చీకటి దినంగా భావించాలన్నారు.మోడీ "సమర్థవంతమైన, అద్భుతమైన ఇండియాను అందించడమంటే రాముడికి మందిరం కట్టడమే" అనీ, ఆ విధంగానే "ఇండియా ఒక్క ఉదుటన ముందుకు పోతుందని మనం అనుకోవాలన్నారు. కానీ, ఇక్కడ లక్షలాది మంది రాముళ్ళకు, సీతలకు కనీస గృహ వసతుల్లేక ఆరుబయట జీవనం సాగిస్తుంటే మోడీ సమాధానం మాత్రం మౌనమనన్నారు . ఈ రామాలయ నిర్మాణాలు, రాజకీయం కొరకు మాత్రమే. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ లబ్ది పొందడానికే ఈ తతంగమంతా అని ప్రజలకు తెలుసన్నారు .గత పది సంవత్సరాల మోడీ పరిపాలనంతా నమ్మక ద్రోహమన్నారు .ఎన్నికల వాగ్దానాలన్నింటిని తుంగలో తొక్కిందన్నారు . అంతేకాకుండా ప్రతీరంగానికి సంబంధించిన ప్రజలపై ఎన్నో రకాల దాడులు చేస్తున్నదన్నారు . ముఖ్యంగా అణగారిన వర్గాల జీవనంపై వారి జీవనోపాధిపై దాడులు చేస్తున్నదన్నారు . ముస్లిం మైనారిటీలపై ఈ దాడులు మరింత తీవ్రంగా ఉన్నాయన్నారు . ప్రధాన మంత్రి "మోడీ పథకాలు" అని ఊదరగొట్టారన్నారు . మొదటిసారి గావిదేశాల్లో మూలుగుతున్న నల్లధనం మనదేశానికి రప్పించి ప్రతి కుటుంబం ఖాతాలో 15 లక్షలు జమ చేస్తామన్నారన్నారు . ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామ న్నారు. స్వామినాథన్ కమీషన్ రిపోర్టుననుసరించి వ్యవసాయ ఉత్పత్తులకి కనీస మద్దతు ధర అందిస్తామన్నారు. ఈ నేపథ్యంలో మార్చి మూడు నాలుగు తేదీల్లో ఖమ్మంలో సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద ఐక్యత మహాసభలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా మార్చి మూడవ తేదీన ఖమ్మంలో పెవిలియన్ గ్రౌండ్లో వేలాది మంది ప్రజలతో గొప్ప బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. మార్చి 4, 5 తేదీలలో భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రతినిధుల మహాసభ జరుగుతుందని, ఈ మహాసభలో ప్రజా సమస్యల పైన తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు. విలేఖరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచంద్ర కే రామ చందర్, కే రమ, గోకినే పల్లి వెంకటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.




## మార్చి 3న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

### సిపిఐ ఎంఎల్ ప్రజా పంధా ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ

(కెరటం న్యూస్ మార్చి 1 దుమ్ముగూడెం)

మార్చి మూడవ తేదీన ఖమ్మం పట్టణంలో మూడు పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐక్యత బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధి ములకపాడు నుండి ఆర్లగూడెం వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి ప్రచారం చేసారు ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ ప్రజా పందా మండల కార్యదర్శి సాయన్న మండల నాయకులు వీరభద్రం లు మాట్లాడుతూ మార్చి మూడో తారీకు ఖమ్మంలో జరిగే మూడు పార్టీల ఐక్యత సభను విజయవంతం చేయాలని కార్మికులను కర్షకులను కష్టజీవులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ముదిరాజు మారయ్య సునీత సీతారాములు పునీసు నాగేష్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ

(కెరటం న్యూస్-నేలకొండపల్లి 1)

నేలకొండపల్లి మండలం అజయ్ తండ గ్రామంలో మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ పౌర దినోత్సవ సందర్భంగా అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమాన సంఘం ఆధ్వర్యంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్ పంపిణీ చేశారు. ప్రపంచ పౌర దినోత్సవాన్ని ఉద్దేశించి గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ ఆసక్తిని పెంచుకోవాలన్నారు. చదివిన విషయాలను అంశాలను ఎప్పుడు అడిగినా చెప్పేలా జ్ఞాపక శక్తి పెంచుకోవాలన్నారు. ప్రతిరోజు కొత్త విషయాలను తెలుసుకోవడం పట్ల ఆసక్తి చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే శ్రీదేవి, ఉపాధ్యాయులు భూక్య నాగేశ్వరరావు, విద్యా వాలంటీరు సల్మా, అభిమాన సంఘం కమిటీ సభ్యులు సిద్దెల గురునాథం, ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, బొమ్మ సత్యనారాయణ, అభిమాన సంఘ కమిటీ సభ్యులు బానోత్ శంకర్ నాయక్, వల్లంకొండ ప్రభుదాస్, జడ కోటేశ్వరరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## గార్ల నూతన ఎంపీపీ బట్టు నాగరాజుకి సన్మానం

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

గార్ల మండల ఎంపిపి గా ఇటీవల ఎన్నికైన బట్టు నాగరాజు ను తన చాంబర్ లో శాలువ కప్పి ఘనంగా సన్మానిస్తున్న జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మి, ఎంపిటీసి లు మన్నేపల్లి సుగుణ దేవి , ధనియాకుల రాజకుమారి,మండల అధికారులు ఎంపీడీవో ఎంపీఓ, సూపర్డెంట్ పిఆర్ఏఈ, టిటిఎఫ్ రాష్ట్ర నాయకులు మాలోత్ శివ నాయక్, ఉపాధ్యాయులు ఇరు నాయక్ పాల్గొన్నారు.

## మధిరలో ప్రజలకుకు సరిపడే ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి



మధిర మండలంలోని ఆధార్ సెంటర్ల వద్ద జాతర కొనసాగుతోంది. ప్రభుత్వ పథకాలను భాగంగా ఆధార్ లో అడ్రస్ అప్డేట్, ఇంటి పేరు మార్పు కోసం ఆధార్ సెంటర్ల వద్ద ప్రజలు బారులు తీరారు. తెల్లవారుజాము నుంచే ఆధార్ సెంటర్ల వద్ద క్యూలైన్లు కట్టారు. అలాగే కొన్ని ఆధార్ కార్డులు ఏపీ పేరుతో ఉన్నాయి. ఉమ్మడి జిల్లాల పేరుతో ఉన్నాయి. దీంతో ఆధార్ సవరించుకోవడానికి ఆధార్ సెంటర్లకు వెళుతున్నారు. ప్రభుత్వ పథకాల కోసం ఆధార్ అప్డేట్ కోసం చుట్టుపక్కల గ్రామాలు నుంచి(మడుపల్లి చిలుకూరు రాజవరం ఖమ్మంపాడు మర్లపాడు) ఆధార్ సెంటర్ ముందు పలు గ్రామాల నుండి మహిళలు చిన్న పిల్లలతో కలిసి తెల్లవారుజాము క్యూలైన్లు కట్టారు. ఒక్కొక్క సెంటర్ వద్ద రోజుకు కేవలం 20 మందికి ఆధార్ అప్డేట్ చేస్తామని చెప్పి రోజంతా అక్కడే ఉండేలా చేస్తున్నారని దీనివలన రోజు వారి పనులకు వెళ్లే వారికి చాలా ఇబ్బందిగా ఉందని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు చెబుతున్నారు. అదేవిధంగా ఐదు సంవత్సరాలు చిన్నారులకు ఆధార్ నమోదు ఉచితం అయినప్పటికీ పలు ఆధార్ సెంటర్లు 50 రూపాయల నుంచి వంద రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్న ప్రజలు ఎవరికి చెప్పుకోలేని దృశతి ఏర్పడింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులు మధిర మండలానికి సరిపడా ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రజల సమయాన్ని వృదాకానికుండా చేయాలని వేడుకుంటున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే ఆధార్ అప్డేట్ వరకు కొన్ని సంవత్సరాలు సమయం పడుతుందని ప్రజలు అంచనా వేసుకుంటున్నారు.ప్రజలు నుంచి మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేకంగా చొరవ తీసుకొని సరిపడా ఆధార్ సెంటర్లు లేనందున సరిపడా ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయాలని విన్నవించుకుంటున్నారు.

## మంచి నీళ్ళు , కరెంట్ సమస్యలు పరిష్కారించాలి

- "హైకోర్టు ఉత్తర్వులు తక్షణమే అమలు జరపాలి"
- గ్రామీణ పేదల సంఘం డిమాండ్..

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

నగర పరిధిలోని ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల రెవెన్యూ మౌజాలోని సర్వే నెంబర్ 147,148 , మరియు149 లో గల 62 ఎకరాల 7 కుంటలు భూదాన భూమిలో గత కొన్నేళ్లుగా భూదాన యజ్ఞ బోర్డ్ వారి ఇచ్చిన 100 గజాల ప్రొసీడింగ్స్ ఆదేశాలతో ఇళ్ల స్థలాలపై నివాసం ఉంటున్నాము . వీటి ఆధారంగా హైకోర్టు హైదరాబాదు వారి నుండి మంచినీరు , కరెంటు మరియు రోడ్లు మొదలగు సమస్యలు పరిష్కరించమని ఉత్తర్వులు జారీ చేసిన ఆధారాలతో స్థానిక అధికారులకు కలసి మాకు సౌకర్యాలు కల్పించమని అనేక దపాలుగా వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేదు . అయిన గత ప్రభుత్వ పాలనలో పేద ప్రజలకు ఒరిగిందే%శీ% లేదు . అయిన ప్రజలు ఇలాంటి స్థితిలో వినోబా నవోదయ కాలనీలో నీళ్ళు , కరెంట్ లేక నాన అవస్థలు పడుతున్నారు . పిల్లాపాపలతో చీకటిలో భయపడుతూ బ్రతుకుతున్నారు . ప్రభుత్వాలు , అధికారులు ఉన్నవి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని నివారించేందుకు కాదా..! గుక్కెడు నీళ్ళ లేక గొంతు ఎండుతూ , కరెంట్ లేక చీకటిలో బ్రతుకుతున్న నవోదయ కాలనీ ప్రజలను ఆదుకోవాలని ఎన్నో సార్లు వినతి పత్రాలు అందజేసిన పలితం లేదు . రెవెన్యూ వారి రికార్డ్ ఆధారంగా ఉన్నటువంటి 62.07 ఎకరాల భూదాన భూమికి ఖమ్మం అర్బన్ మండలం , రఘునాథ పాలెం రెండు మండలాలకు సంబంధించి ఇరువురి సర్వేయర్లతో ఒక వైపు హద్దులు నిర్ణయించడం జరిగింది . మరొక వైపు హద్దులు తేల్చాలి ఉండి అది తేల్చకుండా రెవెన్యూ వారు కాలయాపన చేస్తున్నారు . నివాసంలో ఉంటున్న పేదలు ఇబ్బందులకు సహించలేని ప్రజలు సహనం కోల్పోయి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంకు ర్యాలీగా వెళ్లి ప్రధాన అధికారి కి మంచి నీళ్ళు , కరెంట్ సమస్యల పరిష్కారం తక్షణమే అమలు చేయాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా శాఖ వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పడిగ యర్రయ్య , ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓ.పి డి.అర్)రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దండా లింగయ్య , గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ పోలెబోయిన ముత్తయ్య , ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ



(ఓ.పి.డి.అర్) జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాణాల లక్ష్మణాచారి , గ్రామీణ పేదల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కల్తీ రామచంద్రయ్య , గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్లూరి కృష్ణ , ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ (డి.యస్.ఓ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కల్తీ లెనిన్ ఇండ్ల స్థలాల కమిటీ అధ్యక్షులు కామ్రేడ్ జంగం రామచంద్రయ్య మరియు నవోదయ కళాకారులచే డప్పుల నృత్యాలతో విప్లవ గీతాలు ఆలపించారు . ఈ ప్రదర్శనలో వేలాది ఇండ్ల స్థలాలు లబ్ధిదా రులు , ప్రజలు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు .